No. of Printed Pages : 48

| Hall Ticket Number | X | Signature of Invigilator | Question Paper Serial Number |
|---|---|---|---|
| | | | |

Time : 2½ Hours (150 Minutes) | Max. Marks : 150

*Instructions :*

1. ***The candidate should read all the instructions printed on the Question Paper Booklet before answering.***
2. *The candidate should not open the Question Paper Booklet SEAL, until the indication is given by the Invigilator to start answering.*
3. *After the Invigilator indicates to open the Question Paper Booklet SEAL, ensure that the Question Paper Booklet contains all the 150 questions (including four choices/options for each question) printed on it. If there are any defects like missing question(s) or option(s), improper print, etc, please ask the Invigilator for replacement of the Question Paper Booklet immediately.*
4. *Only after satisfying that Question Paper Booklet is in full shape, the candidate shall write his/her Hall Ticket Number in the box provided on the Question Paper Booklet.*
5. *Before start answering, Question Paper Booklet Number and Group-III Services Paper Number should be written in the space provided and* ***appropriate circles have to be darkened in the OMR Answer Sheet.***
6. *The candidate shall obtain the signature of the Invigilator in the appropriate box provided on the Question Paper Booklet.*
7. *While answering, choose the BEST appropriate answer from the four options given below the question and darken the same in the corresponding circle in the OMR Answer Sheet. Do not shade more than one circle for a question.*
8. *The candidate shall not mark the answer options on the Question Paper Booklet. The scanned copy of each candidate's OMR Answer Sheet will be made available in the candidate's login in due course.*
9. *The candidate has to write the exam in the medium of language chosen during the registration process.*
10. *Rough work should be done only in the space provided for that purpose in the Question Paper Booklet. No other loose sheet of paper will be allowed into the Examination Hall.*
11. *The Question Paper Booklet is printed in bilingual viz. English and Telugu or English and Urdu. In case of any ambiguity between English and Telugu or between English and Urdu, the English version will be considered as the authentic and final version for valuation purpose. If appropriate word is not found in Telugu or Urdu, it would be transliterated.*
12. *The candidate should not leave the examination hall until the completion of the examination time and shall record his/her biometric attendance without fail before leaving the exam hall, failing which his/her OMR Answer Sheet will not evaluated.*
13. *Before leaving the Examination hall, the candidate should hand over the OMR Answer Sheet to the Invigilator, failing which Criminal Prosecution will be initiated as per law besides rejecting the candidate for this examination.*
14. *Candidates are permitted to take away the Question Paper Booklet with them after completion of the examination and it should be preserved till the declaration of results.*

1. Government of India launched 'Ideas-4LiFE' portal for inviting ideas related to products and services, which induce behavioural changes related to :

(1) Old-age-friendly lifestyles (2) Corruption resisting lifestyles

(3) Environment-friendly lifestyles (4) Woman-friendly lifestyles

భారత ప్రభుత్వం ఈ కింది ఏ ప్రవర్తనా మార్పులను ప్రేరేపించే ఉత్పత్తులకు, సేవలకు సంబంధించిన ఆలోచనలు ఆహ్వానించడానికి 'ఐడియాస్-4లైఫ్' (Ideas-4LiFE) అనే పోర్టల్‌ను ప్రారంభించింది ?

(1) వృద్ధాప్య స్నేహపూర్వక జీవనశైలి (2) అవినీతి నిరోధక జీవనశైలి

(3) పర్యావరణ స్నేహపూర్వక జీవనశైలి (4) మహిళలపట్ల స్నేహపూర్వక జీవనశైలి

2. Which of the following is **not** a planned outcome of the Telangana Global Artificial Intelligence (AI) Summit 2024 ?

(1) Uniting leading minds

(2) Fostering an Independent ecosystem for innovation

(3) Collaboration and Investment

(4) Responsible AI

కింది వాటిలో తెలంగాణ గ్లోబల్ కృత్రిమ మేధ (AI) శిఖరాగ్ర సమావేశం 2024 యొక్క ప్రణాళికాబద్ధమైన ఫలితం **కానిది** ఏది ?

(1) ప్రజ్ఞాపాటవాలు కలిగిన ప్రముఖులను ఐక్య పరచడం

(2) ఆవిష్కరణ కోసం స్వతంత్ర పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడం

(3) పరస్పర సహకారం మరియు పెట్టుబడి

(4) బాధ్యతాయుత కృత్రిమ మేధ (AI)

3. Where did the 13th Ministerial Conference of World Trade Organisation (WTO), 2024 take place ?

(1) Riyadh (2) Amman (3) Doha (4) Abu Dhabi

ప్రపంచ వాణిజ్య సంస్థ (World Trade Organisation) యొక్క 13 వ మంత్రుల స్థాయి సమావేశం, 2024 ఎక్కడ జరిగింది ?

(1) రియాద్ (2) అమ్మాన్ (3) దోహా (4) అబు ధాబి

4. Which of the following got the award for Best Documentary at the 70th National Film Awards for the year 2022, declared in 2024 ?

(1) Aattam (2) Brahmastra (3) Kantara (4) Murmurs of the Jungle

కింది వాటిలో 2024 లో ప్రకటించిన 70 వ జాతీయ చలనచిత్ర అవార్డులలో, 2022 సంవత్సరానికి గాను ఉత్తమ డాక్యుమెంటరీ అవార్డు పొందినది ఏది ?

(1) అట్టం (2) బ్రహ్మాస్త్ర (3) కాంతార (4) ముర్‌ముర్స్ ఆఫ్ ది జంగల్

5. In 2024, the President of India conferred Bharat Ratna awards to four famous Indians. Which one of the following is **not** a recipient of the same ?

(1) Atal Bihari Vajpayee (2) M.S. Swaminathan

(3) Karpoori Thakur (4) Chaudhary Charan Singh

2024 లో భారత రాష్ట్రపతి నలుగురు ప్రముఖ భారతీయులకు భారత రత్న అవార్డులను ప్రదానం చేశారు. ఈ కింది వారిలో అవార్డు గ్రహీత **కానిది** ఎవరు ?

(1) అటల్ బిహారీ వాజ్‌పేయి (2) M.S. స్వామినాథన్

(3) కర్పూరి ఠాకూర్ (4) చౌధరి చరణ్ సింగ్

6. The World Health Organisation (WHO) has approved the use of an 'mpox' vaccine (MVA-BN), for the first time in September 2024. Which of the following has developed it ?
(1) Bavarian Nordic, a Danish pharmaceutical company
(2) Belgian NOVO, a Belgian pharmaceutical company
(3) Bharat Nuron, an Indian pharmaceutical company
(4) Boston Nitric, an US pharmaceutical company

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) మొట్టమొదటిసారిగా సెప్టెంబర్ 2024 లో ఒక 'ఎమ్‌పాక్స్' టీకాను (MVA-BN) (mpox vaccine) అమోదించింది. ఈ కింది వాటిలో ఏది దీనిని అభివృద్ధి చేసింది ?
(1) బవారియన్ నోర్డిక్, ఒక డానిష్ ఫార్మాసూటికల్ కంపెనీ
(2) బెల్జియన్ నోవో, ఒక బెల్జియన్ ఫార్మాసూటికల్ కంపెనీ
(3) భారత్ న్యూరాన్, ఒక భారత ఫార్మాసూటికల్ కంపెనీ
(4) బోస్టన్ నైట్రిక్, ఒక US ఫార్మాసూటికల్ కంపెనీ

7. A new tick-born virus called 'Wetland Virus' has been discovered in :
(1) Bhutan (2) China (3) Indonesia (4) Ethiopia

'చిత్తడి నేల వైరస్' (Wetland Virus) గా పిలవబడే ఒక కొత్త టిక్-బోర్న్ వైరస్‌ను ఇక్కడ కనుగొన్నారు :
(1) భూటాన్ (2) చైనా (3) ఇండోనేషియా (4) ఇతియోపియా

8. During the Indian Prime Minister's visit to Singapore in September 2024, MoUs were signed between two countries in the following areas :
A. Bio-technology
B. Digital technologies
C. Health and medicine
D. Semiconductors

Choose the **correct** answer :
(1) A, B, C and D
(2) A, B and C only
(3) A and D only
(4) B, C and D only

సెప్టెంబర్ 2024 లో, భారత ప్రధాన మంత్రి సింగపూర్ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ఈ కింది రంగాలలో అవగాహన ఒప్పందాలు కుదిరినాయి :
A. బయోటెక్నాలజీ
B. డిజిటల్ టెక్నాలజీలు
C. ఆరోగ్యం మరియు వైద్యం
D. సెమికండక్టర్లు

**సరైన** జవాబును ఎంచుకొనుము :
(1) A, B, C మరియు D
(2) A, B మరియు C మాత్రమే
(3) A మరియు D మాత్రమే
(4) B, C మరియు D మాత్రమే

9. Consider the following statements about the India Middle East-Europe Economic Corridor (IMEC) :
A. It comprises of an Eastern Corridor connecting India to the Gulf region and a Northern Corridor connecting the Gulf region to Europe.
B. It will include air routes along with road transport routes only.

Choose the **correct** answer :
(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

ఇండియా మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (IMEC) కు సంబంధించి కింది వ్యాఖ్యలను గ్రహించుము :
A. ఇది భారతదేశాన్ని గల్ఫ్ ప్రాంతానికి కలిపే తూర్పు కారిడార్ మరియు గల్ఫ్ ప్రాంతాన్ని యూరప్‌నకు అనుసంధానం చేసే ఉత్తర కారిడార్‌ను కలిగి ఉన్నది.
B. ఇది విమాన మార్గాలతో పాటు రోడ్డు రవాణా మార్గాలను మాత్రమే కలిగి ఉంటుంది.

**సరైన** జవాబును ఎంచుకొనుము :
(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**10.** Which of the following statements related to the $16^{th}$ Finance Commission is/are **true** ?

A. It was constituted in December, 2023 with Arvind Panagariya as it's Chairman.

B. Ajay Narayan Jha was appointed as the secretary of the $16^{th}$ Finance Commission.

C. The recommendations of the $16^{th}$ Finance Commission covers a period of 5 years from April 2025 to March 2030.

Choose the **correct** answer :

(1) A only (2) B only (3) A and C only (4) A, B and C

16 వ ఆర్థిక సంఘానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. అరవింద్ పణగారియా ఛైర్మన్‌గా డిసెంబర్ 2023 లో ఈ సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగింది.

B. అజయ్ నారాయణ్ ఝూ 16 వ ఆర్థిక సంఘానికి కార్యదర్శిగా నియమించటం జరిగింది.

C. 16 వ ఆర్థిక సంఘపు సిఫారసులు ఏప్రిల్ 2025 నుండి మార్చి 2030 వరకు గల 5 సంవత్సరాలకు వర్తిస్తాయి.

**సరియైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు C మాత్రమే (4) A, B మరియు C

**11.** Which of the following statements about 'Blind Eye' is/are **true** ?

A. It is innovated by a teenager from Telangana.

B. It is recognised by the imaGen Ventures as one of the remarkable innovations.

C. The innovator is the founder of 'Allien Innovations'.

Choose the **correct** answer :

(1) A and B only (2) A, B and C (3) A and C only (4) A only

కింది వ్యాఖ్యలలో 'బ్లైండ్ ఐ'కి సంబంధించి ఏది/ఏవి **ఒప్పు** ?

A. దీనిని తెలంగాణకు చెందిన ఒక యుక్త వయస్కుడు కనుగొన్నాడు.

B. దీనిని ఇమాజెన్ వెంచర్స్ (imaGen Ventures) ఒక అసాధారణ నవీన కల్పనగా గుర్తించింది.

C. దీని ఆవిష్కర్త 'ఏలియన్ ఆవిష్కరణల' స్థాపకుడు (founder).

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C (3) A మరియు C మాత్రమే (4) A మాత్రమే

**12.** Which of the following statements about India Open Shooting Competitions 2024 held in Goa are correct ?

A. Manideep Jetta secured two gold medals.

B. C. Pranathi won one gold and one silver medals.

C. B. Shankar won one gold medal.

D. Arcita Karar earned gold medals in both the 10 m Air Pistol Junior Women Individual and Team categories.

Choose the **correct** answer :

(1) A and B only (2) A, B and C only

(3) A, B, C and D (4) A and D only

కింది వ్యాఖ్యలలో గోవాలో జరిగిన ఇండియా ఓపెన్ షూటింగ్ పోటీలు 2024 కు సంబంధించి సరైనవి ఏవి ?

A. మనిదీప్ జెట్టా రెండు బంగారు పతకాలను గెలిచాడు.

B. C. ప్రణతి ఒక బంగారు మరియు ఒక రజత పతకాలను గెలిచింది.

C. B. శంకర్ ఒక బంగారు పతకాన్ని గెలిచాడు.

D. అర్సిత కారార్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో జూనియర్ మహిళా వ్యక్తిగత మరియు టీమ్ కేటగిరీలు రెండింటిలో బంగారు పతకం గెలిచింది.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) A, B, C మరియు D (4) A మరియు D మాత్రమే

**13.** Which of the following statements are true in relation to the General Elections - 2024 to the Lok Sabha ?

A. The election schedule was announced on 20th February 2024 by the Election Commission of India.
B. The first phase of election was held on 19th April 2024.
C. The voting in Telangana was held on 13th May 2024.
D. In this election, for the first time, vote from home facility was introduced to women.

Choose the **correct** answer :

(1) A, C and D only (2) A and B only
(3) C and D only (4) B and C only

2024 లోక సభ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. భారత ఎన్నికల సంఘం 20 ఫిబ్రవరి 2024 నాడు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది.
B. 19 ఏప్రిల్ 2024 నాడు మొదటి విడత ఎన్నికలు జరిగాయి.
C. 13 మే 2024 నాడు తెలంగాణలో ఓటింగ్ జరిగింది.
D. మొదటిసారిగా ఈ ఎన్నికలలో మహిళలకు ఇంటి నుండి ఓటు వేసే సదుపాయాన్ని కల్పించారు.

**సరైన** సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, C మరియు D మాత్రమే (2) A మరియు B మాత్రమే
(3) C మరియు D మాత్రమే (4) B మరియు C మాత్రమే

**14.** Who among the following was conferred with Major Dhyan Chand Khel Ratna Award, 2023 in badminton ?

(1) Ojas Deotale (2) P.V. Sindhu
(3) Chirag Chandrashekhar Shetty (4) Sheetal Devi

క్రింది వారిలో ఎవరికి 2023 వ సంవత్సరానికి గాను బ్యాడ్మింటన్‌లో మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు ఇవ్వటం జరిగింది ?

(1) ఓజాస్ డియోటేలే (2) పి.వి. సింధు
(3) చిరాగ్ చంద్రశేఖర్ శెట్టి (4) శీతల్ దేవి

**15.** Government of India started a new 'Technology Security Initiative' (TSI) to strengthen strategic partnership with which of the following countries ?

(1) The United Kingdom (2) The United States
(3) Japan (4) Australia

కింది వాటిలోని ఏ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం కొత్త సాంకేతిక భద్రతా చొరవ (Technology Security Initiative - TSI) ను ప్రారంభించింది ?

(1) యునైటెడ్ కింగ్‌డం (2) యునైటెడ్ స్టేట్స్
(3) జపాన్ (4) ఆస్ట్రేలియా

**16.** Which of the following features concerning Artificial Intelligence (AI) system figured in the resolution adopted in the UN General Assembly in March 2024 ?

A. Safe B. Secure C. Honest D. Trustworthy

Choose the **correct** answer :

(1) A and B only (2) A, B and C only
(3) C and D only (4) A, B and D only

కృత్రిమ మేధ (Artificial Intelligence) పద్ధతుల ప్రచారం పై 2024 మార్చిలో ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ (General Assembly) లో ఆమోదింపబడిన తీర్మానంలో క్రింది లక్షణాలలో (features) ఏవి ఉన్నాయి ?

A. సురక్షితం B. భద్రం C. నిజాయితీ D. నమ్మదగిన

**సరైన** సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C మాత్రమే
(3) C మరియు D మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

17. Which of the following statements is/are true with regard to Jaya Varma Sinha ?
A. She was appointed to the post of Chairperson and CEO of Railway Board in 2023.
B. She is the first woman Chairperson of Railway board.
Choose the **correct** answer :
(1) A only (2) B only (3) A and B both (4) Neither A nor B
జయా వర్మ సిన్హాకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. 2023 లో ఈమెను రైల్వే బోర్డు ఛైర్‌పర్సన్ మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించటం జరిగింది.
B. రైల్వే బోర్డుకు ఈమె మొట్టమొదటి మహిళా ఛైర్‌పర్సన్.
**సరైన** సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

18. Which of the following countries has completed its first nuclear power plant known as 'Barakah Nuclear Energy Plant' ?
(1) The United Arab Emirates (2) Saudi Arabia
(3) Iran (4) Bahrain
క్రింది ఏ దేశం 'బరాకా అణు ఇంధన సంస్థ' గా పిలవబడే తన మొట్టమొదటి అణు విద్యుత్తు కర్మాగారాన్ని పూర్తిచేసింది ?
(1) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (2) సౌదీ అరేబియా
(3) ఇరాన్ (4) బహరైన్

19. Who is the director of a documentary feature film 'To Kill a Tiger' nominated for Oscar Award - 2024 ?
(1) Nikhil Mahajan (2) Kartiki Gonsalves (3) Nisha Pahuja (4) R. Mahadevan
ఆస్కార్ అవార్డు - 2024 కు నామినేట్ చేయబడిన డాక్యుమెంటరీ చలనచిత్రం 'టు కిల్ ఎ టైగర్' (To Kill a Tiger) యొక్క దర్శకుడు ఎవరు ?
(1) నిఖిల్ మహాజన్ (2) కార్తీకి గొన్సల్వ్స్ (3) నిషా పహుజ (4) ఆర్. మహదేవన్

20. The capital of which of the following is renamed as 'Sri Vijaya Puram' ?
(1) Sri Lanka (2) Bali Islands
(3) Andaman and Nicobar Islands (4) Lakshadweep Islands
ఈ కింది వాటిలో దేని రాజధాని నగరాన్ని 'శ్రీ విజయ పురం' గా పునర్ నామకరణం చేసారు ?
(1) శ్రీలంక (2) బాలీ ద్వీపాలు
(3) అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలు (4) లక్షద్వీప్ ద్వీపాలు

21. The Indian International Maritime Dispute Resolution Centre (IIMDRC) was launched at :
(1) Goa (2) Cochin (3) Porbandar (4) Visakhapatnam
భారతీయ అంతర్జాతీయ సముద్ర వివాద పరిష్కార కేంద్రం (IIMDRC) ఇక్కడ ప్రారంభించబడింది :
(1) గోవా (2) కొచ్చిన్ (3) పోర్బందర్ (4) విశాఖపట్నం

22. India launched it's National Blockchain Framework known as :
(1) Vishvasya - Blockchain Technology Stack
(2) Samagra - Blockchain Technology Stack
(3) Agastya - Blockchain Technology Stack
(4) Paripoorna - Blockchain Technology Stack
భారతదేశంచే ప్రారంభించబడిన జాతీయ బ్లాక్‌చైన్ ఫ్రేంవర్క్‌ను ఇలా పిలుస్తారు :
(1) విశ్వస్య – బ్లాక్‌చైన్ టెక్నాలజీ స్టాక్
(2) సమగ్ర – బ్లాక్‌చైన్ టెక్నాలజీ స్టాక్
(3) అగస్త్య – బ్లాక్‌చైన్ టెక్నాలజీ స్టాక్
(4) పరిపూర్ణ – బ్లాక్‌చైన్ టెక్నాలజీ స్టాక్

**23.** A mock drill termed as 'Vishanu Yuddh Abhyas' was conducted at Ajmer in Rajasthan in September 2024. This was meant for :

(1) Combating floods (2) Cyber war preparedness

(3) Biological warfare preparedness (4) Pandemic preparedness

సెప్టెంబర్ 2024 లో రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో 'విశాను యుద్ధ్ అభ్యాస్' అనే ఒక మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. ఇది దీనికి సంబంధించింది :

(1) వరదలను ఎదుర్కొనుట (2) సైబర్ యుద్ధ సంసిద్ధత

(3) జీవ యుద్ధ సంసిద్ధత (4) మహమ్మారిని ఎదుర్కునే సంసిద్ధత

**24.** Consider the following in relation to the Skill University in Telangana :

A. Srini Raju has been appointed as the co-chairman of this University.

B. The state government has appointed industrialist Anand Mahindra as the University Chairman.

Choose the **correct** answer :

(1) Both A and B (2) Neither A nor B (3) A only (4) B only

తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీకి సంబంధించి కింది వాటిని పరిగణించుము :

A. ఈ యూనివర్సిటీకి శ్రీని రాజును కో–ఛైర్మన్‌గా నియమించారు.

B. రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రను ఛైర్మన్‌గా నియమించింది.

**సరైన** సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A మరియు B రెండూ (2) A మరియు B రెండూ కావు (3) A మాత్రమే (4) B మాత్రమే

**25.** Which of the following is **not** one of the main organs of the United Nations structure ?

(1) The International Bank for Reconstruction and Development

(2) The Economic and Social Council

(3) The Trusteeship Council

(4) The International Court of Justice

కింది వాటిలో ఐక్యరాజ్య సమితి ప్రధాన విభాగాలలో భాగం **కానిది** ఏది ?

(1) ఇంటర్‌నేషనల్ బ్యాంక్ ఫర్ రికన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్

(2) ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్

(3) ట్రస్టీషిప్ కౌన్సిల్

(4) ఇంటర్‌నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్

**26.** Who is Narges Mohammadi ?

A. She is an Egyptian human rights lawyer.

B. She was awarded Nobel Peace Prize in 2023.

Choose the **correct** answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

నర్గెస్ మొహమ్మది ఎవరు ?

A. ఆమె ఒక ఈజిప్ట్ మానవ హక్కుల లాయర్.

B. ఆమెకు 2023 లో నొబెల్ శాంతి బహుమతి లభించింది.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

27. Consider the following statements :

A. Indian Prime Minister made an official visit to Russia in August 2024.

B. Russian President Vladimir Putin conferred Russia's highest civilian award, The "Order of Saint Andrew the Apostle" on Narendra Modi, Prime Minister of India.

Choose the **correct** answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

ఈ కింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. అగస్టు 2024 లో భారత ప్రధాన మంత్రి రష్యాలో ఒక అధికారిక పర్యటన చేశారు.

B. భారత ప్రధాని నరేంద్ర మోడిని, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుటిన్ రష్యా అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ సేయింట్ అంద్రూ ది అపోస్టెల్'తో సత్కరించారు.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

28. Consider the following statements with regard to Ajay Banga :

A. He became the $10^{th}$ President of the World Bank Group in 2022 for a 3 years term.

B. He was conferred Padma Vibhushan award by the President of India in 2021.

Choose the **correct** answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

అజయ్ బంగాకు సంబంధించి ఈ కింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. అతడు 3 సంవత్సరాల కాలానికి గాను, 2022 లో ప్రపంచ బ్యాంకు గ్రూప్‌కు 10 వ అధ్యక్షుడుగా నియమితులయ్యారు.

B. భారత రాష్ట్రపతి అతనిని 2021 లో పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించారు.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

29. Consider the following statements in relation to the Bay of Bengal Initiative for Multisectoral Technical and Economic Cooperation (BIMSTEC) :

A. The $5^{th}$ BIMSTEC Summit was held in virtual mode in 2020.

B. At the $5^{th}$ Summit, the leaders adopted the BIMSTEC Charter.

Choose the **correct** answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

బహుళరంగ సాంకేతిక మరియు ఆర్థిక సహకారం కొరకు బంగాళాఖాతం చొరవ (బిమ్‌స్టెక్)కు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. 5 వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశం 2020 సంవత్సరంలో వర్చువల్‌గా నిర్వహించబడింది.

B. 5 వ శిఖరాగ్ర సమావేశంలో బిమ్‌స్టెక్ చార్టర్‌ను అమోదించారు.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**30.** Match the following countries with their ranks as per medal tally in the Paris Olympics, 2024 :

| | **Country** | | **Rank** |
|---|---|---|---|
| A. | China | I. | First |
| B. | The U.S.A. | II. | Second |
| C. | Australia | III. | Third |
| D. | France | IV. | Fourth |
| | | V. | Fifth |

Choose the **correct** answer :

(1) A-IV, B-II, C-III, D-V
(2) A-II, B-I, C-IV, D-V
(3) A-II, B-III, C-I, D-IV
(4) A-III, B-I, C-V, D-II

ప్యారిస్ ఒలంపిక్స్ 2024 లో సాధించిన పతకాల సంఖ్య ప్రకారం కింది దేశాలను వాటి ర్యాంకులతో జతపరచండి :

| | **దేశం** | | **ర్యాంకు** |
|---|---|---|---|
| A. | చైనా | I. | మొదటి |
| B. | యూ.ఎస్.ఏ. | II. | రెండవ |
| C. | ఆస్ట్రేలియా | III. | మూడవ |
| D. | ఫ్రాన్స్ | IV. | నాల్గవ |
| | | V. | ఐదవ |

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A-IV, B-II, C-III, D-V
(2) A-II, B-I, C-IV, D-V
(3) A-II, B-III, C-I, D-IV
(4) A-III, B-I, C-V, D-II

**31.** Arrange the former secretaries - General of the United Nations (UN) in chronological order of their term of office :

A. Kofi Annan
B. Ban Ki-moon
C. Javier Perez de Cuellar
D. Boutros Boutros-Ghali

Choose the **correct** answer :

(1) A, B, C, D
(2) D, B, A, C
(3) B, D, A, C
(4) C, D, A, B

ఐక్యరాజ్య సమితి మాజీ సెక్రటరీ జనరల్‌లను వారి పదవీ కాలాన్ని బట్టి కాలక్రమానుసారంలో అమర్చుము :

A. కోఫీ అన్నన్
B. బాన్ కీ–మూన్
C. జేవియర్ పెరెజ్ డి క్యూల్లర్
D. బుట్రోస్ బుట్రోస్–ఘలి

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A, B, C, D
(2) D, B, A, C
(3) B, D, A, C
(4) C, D, A, B

**32.** Consider the following statements in relation to G-7 :

A. It is a formal grouping of wealthy western nations.

B. It has no permanent secretariat or legal status.

Choose the **correct** answer :

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

జి–7 కు సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. ఇది సంపన్న పాశ్చాత్య దేశాల లాంఛన సమూహం.

B. దీనికి శాశ్వత సచివాలయం కాని, చట్ట హోదా కాని లేదు.

**సరియైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**33.** At what temperature liquid water is more dense ?

(1) 0°C (2) 100°C (3) 4°C (4) 3°C

ఏ ఉష్ణోగ్రత వద్ద ద్రవనీరు ఎక్కువ సాంద్రత కలిగి ఉంటుంది ?

(1) 0°C (2) 100°C (3) 4°C (4) 3°C

**34.** The correct statements about UNEP (UNEP - United Nations Environment Programme) are :

A. It's headquarters is in Nairobi, Kenya.

B. It works for finding solutions to the triple planetary crisis.

C. It has the representation only from 191 member states.

Choose the **correct** answer :

(1) A and C only (2) A and B only

(3) B and C only (4) A, B and C

యునైటెడ్ నేషన్స్ పర్యావరణ కార్యక్రమం (United Nations Environment Programme - UNEP) కి సంబంధించి సరియైన వ్యాఖ్యలు ఏవి ?

A. దీని ప్రధాన కార్యాలయం కెన్యాలోని నైరోబిలో ఉంది.

B. ఇది ట్రిపుల్ ప్లానెటరీ సంక్షోభాలకు పరిష్కారాలను కనుగొనడం కోసం పని చేస్తుంది.

C. దీనికి 191 సభ్య దేశాల నుండి మాత్రమే ప్రాతినిధ్యం ఉంది.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) A మరియు B మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A, B మరియు C

35. Consider the following statements :

A. Prithvi is India's first indigenously developed ballistic missile.

B. "Prithvi" missile was first tested in 1990.

C. Defence Research and Development Organisation (DRDO) developed Prithvi missile under the Integrated Guided Missile Development Programme.

Choose the **correct** answer :

(1) A, B and C (2) B and C only

(3) A and B only (4) A and C only

క్రింది ప్రకటనలను పరిగణించండి :

A. దేశీయంగా అభివృద్ధి చేయబడిన భారతదేశపు మొదటి బాలిస్టిక్ క్షిపణి పృథ్వి.

B. 1990 లో "పృథ్వి" క్షిపణి మొదటి సారిగా పరీక్షించబడింది.

C. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (DRDO) సమీకృత క్షిపణి అభివృద్ధి కార్యక్రమం క్రింద పృథ్వి క్షిపణిని అభివృద్ధి చేసింది.

**సరియైన** సమాధానాన్ని ఎన్నుకొనండి.

(1) A, B మరియు C (2) B మరియు C మాత్రమే

(3) A మరియు B మాత్రమే (4) A మరియు C మాత్రమే

36. The correct set of the primary air pollutants is :

A. Carbon Monoxide (CO) B. Sulphur dioxide ($SO_2$)

C. Nitrogen ($N_2$) D. Particulate Matter (PM)

Choose the **correct** answer :

(1) A, B and D only (2) B, C and D only

(3) C and D only (4) A and D only

ప్రాథమిక వాయు కాలుష్యకారకాల యొక్క సరియైన సమితి :

A. కార్బన్ మోనాక్సైడ్ (CO) B. సల్ఫర్ డైఆక్సైడ్ ($SO_2$)

C. నైట్రోజన్ ($N_2$) D. నలుసు పదార్థం (Particulate Matter) (PM)

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A, B మరియు D మాత్రమే (2) B, C మరియు D మాత్రమే

(3) C మరియు D మాత్రమే (4) A మరియు D మాత్రమే

37. Arrange the following in the correct order of energy flow in the biosphere :

A. Herbivores B. Primary producers

C. Detritus D. Carnivores

E. Sun

Choose the **correct** answer :

(1) A, B, C, D, E (2) E, B, D, A, C (3) E, B, A, D, C (4) B, A, C, D, E

క్రింది వానిని, జీవావరణంలో గలిగిన సరియైన శక్తి ప్రసార క్రమ రీతిలో అమర్చండి.

A. శాకాహారులు (Herbivores) B. ప్రాథమిక ఉత్పత్తిదారులు (Primary producers)

C. డెట్రిటస్ (Detritus) D. మాంసాహారులు (Carnivores)

E. సూర్యుడు (Sun)

**సరైన** సమాధానాన్ని ఎన్నుకోండి :

(1) A, B, C, D, E (2) E, B, D, A, C (3) E, B, A, D, C (4) B, A, C, D, E

38. Which of the following is correct from the smallest to the biggest on the length scale ?

A. 1 pm   B. 1 nm   C. 1 am   D. 1 fm

Choose the **correct** answer :

(1) C < A < B < D   (2) C < D < A < B   (3) B < A< D < C   (4) B < D < A < C

క్రింది వానిలో, కనిష్ఠ నుండి గరిష్ఠ పొడవు కొలత గలిగిన క్రమంలో సరియైనది ఏది ?

A. 1 pm   B. 1 nm   C. 1 am   D. 1 fm

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) C < A < B < D   (2) C < D < A < B   (3) B < A< D < C   (4) B < D < A < C

39. Give the chronological order of the following events in Indian Science Journey :

A. Launch of Rohini - I Satellite.

B. Pokhran-II test.

C. Establishment of Indian Space Research Organization.

D. Establishment of Bhabha Atomic Research Centre.

Choose the **correct** answer :

(1) A, C, B, D   (2) D, C, A, B   (3) C, D, A, B   (4) A, B, C, D

భారతీయ సైన్స్ రంగంలో ఈ క్రింది సంఘటనలను కాలక్రమానుసారం ఇవ్వండి.

A. రోహిణి - I ఉపగ్రహ ప్రయోగం

B. పోఖ్రాన్-II పరీక్ష

C. భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ స్థాపన

D. బాబా అణు పరిశోధనా కేంద్రం ఏర్పాటు

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A, C, B, D   (2) D, C, A, B   (3) C, D, A, B   (4) A, B, C, D

40. In the "Intensity-hue-saturation color coordinate system", used in remote sensing applications, what does saturation represent ?

(1) Brightness of a color   (2) Wavelength of a color

(3) Frequency of a color   (4) Purity of a color

సుదూర గ్రహణం (remote sensing) అనువర్తనాలలో ఉపయోగించే ఇంటెన్సిటీ–హ్యూ–సాచురేషన్ కలర్ కోఆర్డినేట్ సిస్టం (Intensity-hue-saturation color coordinate system) లో సంతృప్తత దేనిని సూచిస్తుంది ?

(1) రంగు యొక్క ప్రకాశం (Brightness)   (2) రంగు యొక్క తరంగదైర్ఘ్యం (Wavelength)

(3) రంగు యొక్క పౌనఃపున్యం (Frequency)   (4) రంగు యొక్క స్వచ్ఛత (Purity)

41. Which vitamin deficiency causes Pellagra ?

(1) Vitamin D   (2) Niacin (Vitamin $B_3$)

(3) Vitamin A   (4) Vitamin $B_5$

ఏ విటమిన్ లోపం వల్ల పెల్లగ్రా (Pellagra) వ్యాధి కలుగును ?

(1) విటమిన్ D   (2) నియాసిన్ (విటమిన్ $B_3$)

(3) విటమిన్ A   (4) విటమిన్ $B_5$

42. What type of energy is stored in a rechargeable battery such as Li-ion battery ?

(1) Mechanical   (2) Chemical   (3) Nuclear   (4) Electrical

Li-అయాన్ బ్యాటరీ వంటి పునర్వినియోగపరచదగిన బ్యాటరీలో ఏ రకమైన శక్తి నిల్వచేయబడుతుంది ?

(1) యాంత్రిక   (2) రసాయన   (3) న్యూక్లియర్   (4) విద్యుత్

**43.** Dr. Verghese Kurien is known as the architect of :

(1) Yellow Revolution (2) Blue and Gold Revolution

(3) Pink Revolution (4) White Revolution

ఈ క్రింది వాటిలో, డా॥ వర్గీస్ కురియన్ దేనికి రూపశిల్పిగా ప్రసిద్ధి చెందారు ?

(1) పసుపు విప్లవం (Yellow Revolution) (2) నీలం మరియు బంగారు విప్లవం (Blue and Gold Revolution)

(3) గులాబీ విప్లవం (Pink Revolution) (4) శ్వేత విప్లవం (White Revolution)

**44.** In which of the following fields Padma Vibhushan Prof. C.R. Rao is known for his research contributions ?

A. Mathematics B. Statistics

C. Chemistry D. Materials Science

Choose the **correct** answer :

(1) A and B only (2) C and D only

(3) A, B and C only (4) A, B and D only

ఈ క్రింది వాటిలో ఏ రంగాలలో పద్మ విభూషణ్ ప్రొ. సి.ఆర్. రావు తన పరిశోధనల ద్వారా ప్రసిద్ధి చెందారు ?

A. గణితశాస్త్రం B. గణాంకశాస్త్రం

C. రసాయనశాస్త్రం D. వస్తు శాస్త్రం (Materials Science)

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) C మరియు D మాత్రమే

(3) A, B మరియు C మాత్రమే (4) A, B మరియు D మాత్రమే

**45.** The Microorganism that performs the natural photosynthesis is :

(1) Protozoa (2) Cyanobacteria

(3) Virus (4) Fungi

సహజ కిరణజన్య సంయోగక్రియ జరుపు సూక్ష్మక్రిములు :

(1) ప్రోటోజోవా (Protozoa) (2) సైనోబాక్టీరియా (Cyanobacteria)

(3) వైరస్ (Virus) (4) శిలీంధ్రాలు (Fungi)

**46.** Consider the following two statements :

**Assertion A :** Rain water has a pH of 7.

**Reason R :** $CO_2$ present in the atmosphere dissolves in rain water.

Choose the **correct** answer :

(1) **A** is true but **R** is false.

(2) Both **A** and **R** are true and **R** is the correct explanation of **A**.

(3) **A** is false but **R** is true.

(4) Both **A** and **R** are true but **R** is not the correct explanation of **A**.

క్రింది రెండు వ్యాఖ్యలను పరిగణించండి :

**నిశ్చితము A :** వర్షపు నీటి pH విలువ 7.

**కారణము R :** వాతావరణములోని $CO_2$ వర్షపు నీటిలో కరుగుతుంది.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) **A** సరైనది కాని **R** సరియైనది కాదు.

(2) **A** మరియు **R** రెండూ సరైనవి మరియు **A** యొక్క సరియైన వివరణ **R**.

(3) **A** సరైనది కాదు కాని **R** సరైనది.

(4) **A** మరియు **R** రెండూ సరైనవి కాని **A** యొక్క సరియైన వివరణ **R** కాదు.

47. Which of the following statements about Bt-Cotton are correct ?

A. It is a transgenic insect resistance crop.

B. It was developed against Bollworm pest.

C. It was developed by Monsanto (USA) and Mahyco (India) for commercialization in India.

D. After numerous studies on Bt-cotton the final approval for commercialization was granted in 2002.

Choose the **correct** answer :

(1) A and B only (2) A, B and C only

(3) A, B, C and D (4) A and D only

Bt-పత్తికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి సరియైనవి ?

A. ఇది ఒక జన్యుమార్పిడి కీటక నిరోధక పంట.

B. ఇది బోల్‌వార్మ్ (Bollworm) తెగులుకు వ్యతిరేకంగా అభివృద్ధి చేయబడింది.

C. భారతదేశంలో వాణిజ్యీకరణ కోసం దీనిని మోన్‌శాంటో (USA) మరియు మహికో (India) అభివృద్ధి చేసారు.

D. Bt-పత్తి మీద అనేక అధ్యయనాల తరువాత 2002 లో వాణిజ్యీకరణకు తుది ఆమోదం లభించింది.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) A, B మరియు C మాత్రమే

(3) A, B, C మరియు D (4) A మరియు D మాత్రమే

48. Match the following Vitamins with their common chemical names :

| | **Vitamins** | | **Chemical names** |
|---|---|---|---|
| A. | Vitamin C | I. | Folic Acid |
| B. | Vitamin M | II. | Cyanacobalamin |
| C. | Vitamin H | III. | Ascorbic Acid |
| D. | Vitamin $B_{12}$ | IV. | Retinol |
| | | V. | Biotin |

Choose the **correct** answer :

(1) A-III, B-II, C-IV, D-V (2) A-II, B-V, C-III, D-I

(3) A-III, B-I, C-II, D-V (4) A-III, B-I, C-V, D-II

క్రింది విటమిన్‌లను వాటి సాధారణ రసాయన పేర్లతో జతపరుచుము.

| | **విటమిన్** | | **రసాయన పేరు** |
|---|---|---|---|
| A. | విటమిన్ C | I. | ఫోలిక్ ఆమ్లం |
| B. | విటమిన్ M | II. | సయనకోబాలమిన్ |
| C. | విటమిన్ H | III. | అస్కోర్బిక్ ఆమ్లం |
| D. | విటమిన్ $B_{12}$ | IV. | రెటినోల్ |
| | | V. | బయోటిన్ |

**సరైన** జవాబును ఎన్నుకోండి :

(1) A-III, B-II, C-IV, D-V (2) A-II, B-V, C-III, D-I

(3) A-III, B-I, C-II, D-V (4) A-III, B-I, C-V, D-II

**49.** Identify the **correct** statement(s) :

A. Richter scale does not measure the energy released by earthquake.

B. According to modified Mercalli scale, an earthquake with intensity scale V is considered to be extreme with severe structural damages.

The **correct** answer is :

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

క్రింది వ్యాఖ్యలలో **సరైన** వ్యాఖ్యను గుర్తించండి :

A. భూకంపం ద్వారా విడుదలయ్యే శక్తిని రిక్టర్ స్కేల్ కొలవదు.

B. సవరించిన మెర్కల్లీ స్కేలు (modified Mercalli scale) ప్రకారం, తీవ్రత V, నిర్మాణాలకు నష్టంతో కూడిన తీవ్రమైన భూకంపంగా పరిగణించబడుతుంది.

**సరైన** సమాధానం :

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**50.** Which of the following chemical(s) has(have) the longest Atmospheric Lifetime ?

(1) Chlorofluorocarbons (2) Halons

(3) Perfluorocarbons (4) Methyl chloroform

క్రింది ఏ రసాయనం (రసాయనాలు) ఎక్కువ వాతావరణ జీవిత కాలం (Atmospheric Lifetime) కలిగి ఉంటుంది/ఉంటాయి ?

(1) క్లోరోఫ్లోరోకార్బన్స్ (Chlorofluorocarbons) (2) హాలాన్స్ (Halons)

(3) పర్‌ఫ్లోరోకార్బన్స్ (Perfluorocarbons) (4) మిథైల్ క్లోరోఫాం (Methyl chloroform)

**51.** The Convention on Biological Diversity (CBD) was first opened for the collection of signature during :

(1) United Nations Conference on Human Environment, 1972

(2) United Nations Conference on Environment and Development, 1992

(3) United Nations Conference on Sustainable Development, 2002

(4) United Nations Security Council Session, 1990

జీవవైవిధ్య సమావేశం (Convention on Biological Diversity, CBD) కొరకు సంతక సమీకరణ ఎప్పుడు మొదట ప్రారంభించబడినది ?

(1) మానవ పర్యావరణంపై యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్, 1972

(2) పర్యావరణం మరియు అభివృద్ధిపై యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్, 1992

(3) స్థిరమైన అభివృద్ధిపై యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్, 2002

(4) యునైటెడ్ నేషన్స్ భద్రతా మండలి సెషన్, 1990

**52.** Match the types of lakes with their characteristics :

| | Lake type | | Characteristics |
|---|---|---|---|
| A. | Dystrophic | I. | Moderate nutrients, can support biological activities |
| B. | Oligotrophic | II. | Full of nutrient, water is murky and unhealthy |
| C. | Mesotrophic | III. | Also known as humic lakes, full of humic and organic substances |
| D. | Eutrophic | IV. | Very low or no nutrient, water is healthy |

Choose the **correct** answer :

(1) A-I, B-II, C-III, D-IV
(2) A-I, B-II, C-IV, D-III
(3) A-III, B-IV, C-I, D-II
(4) A-III, B-IV, C-II, D-I

కొలనుల రకాలను వాటి లక్షణాలతో జతపర్చుము.

| | **కొలను రకం** | | **లక్షణాలు** |
|---|---|---|---|
| A. | డిస్ట్రోఫిక్ (Dystrophic) | I. | మితమైన పోషకాలు, జీవ సంబంధ కార్యకలాపాలకు తోడ్పడుతాయి |
| B. | ఒలిగోట్రోఫిక్ (Oligotrophic) | II. | పూర్తిపోషకాలు, నీరు మురికిగా మరియు అనారోగ్యకరమైనది |
| C. | మిసోట్రోఫిక్ | III. | హ్యూమిక్ (humic) మరియు సేంద్రియ పదార్థాలతో నిండినవి, హ్యూమిక్ కొలనులు అని కూడా పిలుస్తారు |
| D. | యూట్రోఫిక్ | IV. | చాలా తక్కువ లేదా పోషకాలు లేని, నీరు ఆరోగ్యకరం |

**సరైన** సమాధానం ఎన్నుకొనండి :

(1) A-I, B-II, C-III, D-IV
(2) A-I, B-II, C-IV, D-III
(3) A-III, B-IV, C-I, D-II
(4) A-III, B-IV, C-II, D-I

**53.** Chlorofluorocarbons (CFCs) used in the manufacturing of aerosol sprays are :

A. non-toxic
B. non-flammable
C. non-reactive
D. water soluble

The **correct** answer is :

(1) A, B and D only
(2) A, B and C only
(3) A, B, C and D
(4) A and D only

ఏరోసోల్ స్ప్రేల తయారీలో ఉపయోగించే క్లోరోఫ్లోరోకార్బన్లు :

A. విషరహితమైనవి (non-toxic)
B. మండలేనివి (non-flammable)
C. క్రియాశీలత లేనివి (non-reactive)
D. నీటిలో కరుగునవి (water soluble)

**సరైన** సమాధానం :

(1) A, B మరియు D మాత్రమే
(2) A, B మరియు C మాత్రమే
(3) A, B, C మరియు D
(4) A మరియు D మాత్రమే

**54.** The Biological Oxygen Demand (BOD) value in ppm of pure water and highly polluted water respectively are :

(1) less than 5 and higher than 17
(2) higher than 17 and less than 5
(3) 2 and 5
(4) 17 and higher than 17

శుద్ధ నీటి మరియు అత్యంత కాలుష్య నీటి జీవ ఆక్సిజన్ డిమాండ్ (BOD) విలువలు ppm లో వరుసగా :

(1) 5 కంటే తక్కువ మరియు 17 కంటే ఎక్కువ
(2) 17 కంటే ఎక్కువ మరియు 5 కంటే తక్కువ
(3) 2 మరియు 5
(4) 17 మరియు 17 కంటే ఎక్కువ

55. Arrange the major earthquake disasters in India after 1990 in the chronological order :
(1) Kashmir, Latur, Gujarat (2) Gujarat, Kashmir, Latur
(3) Latur, Gujarat, Kashmir (4) Kashmir, Gujarat, Latur
1990 తర్వాత భారతదేశంలో సంభవించిన ప్రధాన భూకంప విపత్తులను కాలక్రమానుసారం అమర్చండి.
(1) కాశ్మీర్, లాతూర్, గుజరాత్ (2) గుజరాత్, కాశ్మీర్, లాతూర్
(3) లాతూర్, గుజరాత్, కాశ్మీర్ (4) కాశ్మీర్, గుజరాత్, లాతూర్

56. Which of the following are greenhouse gases ?
A. Carbon dioxide B. Nitrogen
C. Oxygen D. Nitrous oxide
Choose the **correct** answer :
(1) A and B (2) C and D (3) A and D (4) B and C
క్రింది వాటిలో ఏవి గ్రీన్‌హౌస్ (greenhouse) వాయువులు ?
A. కార్బన్ డైఆక్సైడ్ B. నైట్రోజన్
C. ఆక్సిజన్ D. నైట్రస్ ఆక్సైడ్
**సరైన** జవాబును ఎంచుకొనుము :
(1) A మరియు B (2) C మరియు D (3) A మరియు D (4) B మరియు C

57. Norwesters are dreaded evening local thunderstorms which occur during hot summers are locally called in Assam as __________.
(1) Kalbaishaki (2) Bardoisila (3) Loo (4) Purbaiya
నార్వెస్టర్లు అనేవి ప్రాంతీయంగా వేసవి సాయంకాలాలలో ఏర్పడేటటువంటి భయంకరమైన ఉరుములతో కూడిన గాలి వానలు. ప్రాంతీయంగా వీటిని అస్సాంలో ఏమని పిలుస్తారు ?
(1) కాల్‌బైసాకి (2) బార్డోయిసిలా (3) లూ (4) పుర్‌బయ్యా

58. Agatti and Bangaram Islands belong to :
(1) North Andaman (2) South Andaman (3) Lakshadweep (4) Maldives
అగట్టి మరియు బంగారం ద్వీపాలు దీనికి చెందినవి :
(1) ఉత్తర అండమాన్ (2) దక్షిణ అండమాన్ (3) లక్షద్వీప్ (4) మాల్దీవులు

59. Match the following Ramsar Wetlands with their respective states.

| | **Ramsar Wetlands** | | **State** |
|---|---|---|---|
| A. | Nanjarayan Bird Sanctuary | I. | Karnataka |
| B. | Nakti Bird Sanctuary | II. | Madhya Pradesh |
| C. | Tawa Reservoir | III. | Bihar |
| D. | Ankasamudra Bird Conservation Reserve | IV. | Tamil Nadu |

Choose the **correct** answer :
(1) A-I, B-II, C-III, D-IV (2) A-I, B-III, C-IV, D-II
(3) A-IV, B-II, C-I, D-III (4) A-IV, B-III, C-II, D-I
ఈ క్రింది రాంసర్ చిత్తడి నేలలను వాటి యొక్క రాష్ట్రాలతో జతచేయండి.

| | **రాంసర్ చిత్తడీ నేల** | | **రాష్ట్రము** |
|---|---|---|---|
| A. | నంజరయాన్ పక్షి అభయారణ్యం | I. | కర్ణాటక |
| B. | నక్తి పక్షి అభయారణ్యం | II. | మధ్య ప్రదేశ్ |
| C. | తావా జలాశయం | III. | బీహార్ |
| D. | అంకసముద్ర పక్షి సంరక్షణ రిజర్వు | IV. | తమిళనాడు |

**సరైన** సమాధానమును ఎంచుకొనుము :
(1) A-I, B-II, C-III, D-IV (2) A-I, B-III, C-IV, D-II
(3) A-IV, B-II, C-I, D-III (4) A-IV, B-III, C-II, D-I

60. Consider the following locations of iron ore mines in India :

A. Bailadila B. Ratnagiri C. Kendujhar D. Ballari

Which of the following is the correct arrangement of the above given locations of iron ore mines from east to west direction ?

(1) C, A, D, B (2) A, C, B, D (3) A, C, D, B (4) C, B, A, D

భారతదేశంలోని ఈ క్రింది ఇనుప ధాతువు గనుల స్థానాలను పరిగణించండి :

A. బైలడీలా B. రత్నగిరి C. కెందుఝార్ D. బళ్ళారి

పైన ఇచ్చిన ఇనుప ధాతువు గనుల స్థానాలను తూర్పు నుంచి పడమర దిక్కు అమరికలో, ఈ క్రింది ఏ జవాబు సరైనది ?

(1) C, A, D, B (2) A, C, B, D (3) A, C, D, B (4) C, B, A, D

61. Consider the following hills of North-east India.

A. Miri hills B. Mishmi hills C. Dafla hills D. Abor hills

Which of the following is the **correct** order of the above given hills from North to South ?

(1) C, B, A, D (2) A, B, C, D (3) B, A, D, C (4) B, D, A, C

ఈశాన్య భారత దేశంలోని క్రింది కొండలను పరిగణించండి.

A. మిరి కొండలు B. మిష్మి కొండలు C. డఫ్లా కొండలు D. అబోర్ కొండలు

కింది వాటిలో ఉత్తరం నుండి దక్షిణ దిశగా పైన పేర్కొన్న కొండల యొక్క **సరైన** క్రమం ఏది ?

(1) C, B, A, D (2) A, B, C, D (3) B, A, D, C (4) B, D, A, C

62. Consider the following locations :

A. Eilat/Elat B. Haifa C. Tel Aviv D. Ashqelon

Arrange the given locations from North to South direction and choose the **correct** order :

(1) A, B, D, C (2) A, D, C, B (3) C, B, A, D (4) B, C, D, A

క్రింది వాటి యొక్క స్థానములను పరిగణించండి.

A. ఐలాట్/ఇలాట్ B. హైఫా C. టెల్ అవీవ్ D. ఆష్కిలాన్

ఇచ్చినటువంటి స్థానములను ఉత్తరము నుంచి దక్షిణమునకు అమర్చి **సరియైన** క్రమాన్ని ఎంచుకొనుము.

(1) A, B, D, C (2) A, D, C, B (3) C, B, A, D (4) B, C, D, A

63. According to National Family Health Survey-5 (2019-21), which of the following state has higher under-five mortality rate than India's under-five mortality rate ?

(1) Meghalaya (2) Tripura (3) Assam (4) Manipur

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 (2019-21) ప్రకారం, ఈ క్రింది రాష్ట్రాలలో ఏ రాష్ట్రం, జాతీయ మరణాల రేటు (ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో) కన్నా ఎక్కువ మరణాల రేటును (ఐదు సంవత్సరాలలోపు పిల్లలలో) కలిగి వున్నది.

(1) మేఘాలయ (2) త్రిపుర (3) అస్సాం (4) మణిపూర్

64. Which of the following country does **not** have the boundary with lake Tanganyika ?

(1) Zambia (2) Democratic Republic of Congo

(3) Tanzania (4) Rwanda

కింది వాటిలో ఏ దేశానికి టాంగాన్యికా సరస్సుతో సరిహద్దు **లేదు** ?

(1) జాంబియా (2) డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో

(3) తాంజానియా (4) ర్వాండా (Rwanda)

65. Which of the following tribes do **not** belong to the Himalayan Region of India ?

(1) Apatani (2) Chang (3) Bhuiya (4) Tharu

క్రింది వాటిలో భారతదేశంలోని హిమాలయ ప్రాంతానికి **చెందని** తెగ ఏది ?

(1) అపటాని (2) చాంగ్ (3) భూయియా (4) తారు

**66.** Arrange the following states in descending order in terms of production of Jowar in India (2020-21) :

A. Karnataka B. Maharashtra C. Tamil Nadu D. Rajasthan

Choose the **correct** answer :

(1) A, C, B, D (2) B, A, D, C (3) B, C, A, D (4) A, B, C, D

భారతదేశంలో జొన్నల ఉత్పత్తి (2020-21) పరంగా కింది రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చండి :

A. కర్నాటక B. మహారాష్ట్ర C. తమిళనాడు D. రాజస్థాన్

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A, C, B, D (2) B, A, D, C (3) B, C, A, D (4) A, B, C, D

**67.** Consider the following pairs :

| | **Geographical Indications (GI)** | | **States** |
|---|---|---|---|
| A. | Chunar Glaze Pottery | - | Bihar |
| B. | Sikki Grass Craft | - | Assam |
| C. | Bidriware | - | Karnataka |
| D. | Chanderi Sarees | - | Madhya Pradesh |

Which of the above given pairs are **correctly** matched ?

(1) A and C only (2) C and D only

(3) A, B and C only (4) B, C and D only

కింది జతలను పరిగణించుము :

| | **భౌగోళిక సూచికలు (GI)** | | **రాష్ట్రాలు** |
|---|---|---|---|
| A. | చునార్ గ్లేజ్ పోట్టరీ | - | బీహారు |
| B. | సిక్కి గ్రాస్ క్రాఫ్ట్ | - | అస్సాం |
| C. | బిద్రివేర్ | - | కర్నాటక |
| D. | చెందేరీ సారీస్ | - | మధ్య ప్రదేశ్ |

పై వాటిలో ఏవి **సరిగ్గా** జతపర్చబడినాయి ?

(1) A మరియు C మాత్రమే (2) C మరియు D మాత్రమే

(3) A, B మరియు C మాత్రమే (4) B, C మరియు D మాత్రమే

**68.** Consider the following Seas surrounding the Russia and arrange them in sequential order from Prime Meridian to eastward direction :

A. Bering Sea B. Barents Sea C. Laptev Sea D. Kara Sea

Choose the **correct** answer :

(1) B, D, C, A (2) C, D, B, A (3) D, B, C, A (4) A, B, D, C

రష్యా దేశం చుట్టూ ఉన్న క్రింది సముద్రాలను పరిగణించి మరియు వాటిని ప్రైమ్ మెరిడియన్ (Prime Meridian) నుండి తూర్పు దిశ వైపుకు వరుసక్రమంలో అమర్చండి :

A. బేరింగ్ సముద్రం B. బారెంట్స్ సముద్రం C. లాప్టేవ్ సముద్రం D. కారా సముద్రం

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) B, D, C, A (2) C, D, B, A (3) D, B, C, A (4) A, B, D, C

69. Consider the following statements :

A. Belarus shares boundary with five countries.

B. Kiev is the closest neighbour capital to Belarus in terms of distance.

C. Minsk, the capital of Belarus is located on the banks of Pripet river.

D. The Belarus - Ukraine border is located in Polesian Lowland.

Which of the given statements are **correct** ?

(1) A, B and C only (2) B and D only

(3) B, C and D only (4) A and D only

క్రింది వ్యాఖ్యలను పరిగణించండి.

A. బెలారస్ దేశము తన సరిహద్దును ఐదు దేశాలతో పంచుకుంటుంది.

B. దూరం పరంగా, బెలారస్‌కు, కీవ్ చాలా సమీపంలోని పొరుగు రాజధాని నగరం.

C. బెలారస్ రాజధాని అయినటువంటి మిన్‌స్క్, ప్రిపెట్ నదీ తీరంలో వున్నది.

D. బెలారస్ – ఉక్రెయిన్ సరిహద్దు పొలీషియన్ లోతట్టు ప్రాంతంలో వున్నది.

పై వ్యాఖ్యలలో **సరైనవి** గుర్తించండి.

(1) A, B మరియు C మాత్రమే (2) B మరియు D మాత్రమే

(3) B, C మరియు D మాత్రమే (4) A మరియు D మాత్రమే

70. Which of the following statements about the earth's atmosphere are **correct** ?

A. The air temperature at the tropopause is more at the poles than at the equator.

B. The coldest temperature anywhere in the atmosphere occurs in the exosphere.

C. The temperature in the thermosphere can reach more than 1000°C.

D. In the stratosphere, the temperature first decreases with height and then there is sharp rise in temperature upto stratopause.

Choose the **correct** answer :

(1) A and C only (2) B and D only

(3) B and C only (4) A and D only

భూ వాతావరణానికి సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలలో ఏవి **సరియైనవి** ?

A. ట్రోపో ఆవరణము వద్ద గాలి యొక్క ఉష్ణోగ్రత, భూ మధ్యరేఖ దగ్గర కంటే ధృవాల వద్ద ఎక్కువగా వుంటుంది.

B. వాతావరణంలో ఎక్కడైనా అతి తక్కువ ఉష్ణోగ్రతలు ఎక్సో ఆవరణము నందు వుంటాయి.

C. థర్మో ఆవరణములో, ఉష్ణోగ్రతలు 1000°C కంటే ఎక్కువగా వుంటాయి.

D. స్ట్రాటో ఆవరణములో, ముందుగా ఉష్ణోగ్రతలు ఎత్తుకు వెళ్ళేకొలదీ తగ్గి, తర్వాత భారీగా పెరుగుతాయి.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే (2) B మరియు D మాత్రమే

(3) B మరియు C మాత్రమే (4) A మరియు D మాత్రమే

71. Which of the following statements about river Yamuna are **correct** ?

A. Yamuna has its source in the Yamunotri glacier, on the eastern slopes of Bandarpunch range.

B. Yamuna is joined by the Chambal, the Son, the Betwa and the Ken on its right bank.

C. The Hindan, the Rind, the Sengar and the Varuna join Yamuna on its left bank.

D. Yamuna river earlier, had westward flow but later it avulsed eastward to its present course and joined river Ganga.

Choose the **correct** answer :

(1) A and B only (2) B and C only

(3) C and D only (4) A and D only

ఈ క్రింది వ్యాఖ్యలలో యమునా నదికి సంబంధించి ఏవి **సరియైనవి** ?

A. యమునా నది యొక్క జన్మ స్థానం, బందార్‌పంచ్ శ్రేణుల తూర్పు వాలులలో యమునోత్రి హిమానీనది దగ్గర వున్నది.

B. యమునా నది కుడి తీరంలో, చంబల్, సన్ మరియు బేట్వా నదులు కలుస్తాయి.

C. యమునా నది ఎడమ తీరంలో, హిందాన్, రింద్, సెంగార్ మరియు వరుణ నదులు కలుస్తాయి.

D. యమునా నది మునుపు పశ్చిమంగా ప్రవహించి, తరువాత తూర్పునకు ప్రవాహాన్ని మార్చుకొని ఇప్పటి ప్రవాహంగా, గంగానదిలో కలుస్తున్నది.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) B మరియు C మాత్రమే

(3) C మరియు D మాత్రమే (4) A మరియు D మాత్రమే

72. In which among the following erstwhile districts of Telangana, a part of Nallamala range is located ?

(1) Karimnagar (2) Adilabad (3) Mahbubnagar (4) Khammam

నల్లమల శ్రేణులలోని కొంత భాగం తెలంగాణ రాష్ట్రంలోని ఈ క్రింది ఏ పూర్వపు జిల్లాలో ఉంది ?

(1) కరీంనగర్ (2) ఆదిలాబాద్ (3) మహబూబ్‌నగర్ (4) ఖమ్మం

73. Arrange the following set of districts of Telangana in descending order in terms of percentage of total cultivators to total workers as per 2011 census.

(1) Vikarabad, Adilabad, Kumuram Bheem, Nagar Kurnool

(2) Kumuram Bheem, Nagar Kurnool, Vikarabad, Adilabad

(3) Adilabad, Vikarabad, Kumuram Bheem, Nagar Kurnool

(4) Nagar Kurnool, Kumuram Bheem, Vikarabad, Adilabad

2011 జనాభా లెక్కల ప్రకారం, ఈ క్రింది తెలంగాణ జిల్లాల జట్లను, మొత్తం కార్మికులలో మొత్తం సాగుదారుల శాతం వారీగా అవరోహణ క్రమంలో అమర్చండి.

(1) వికారాబాద్, ఆదిలాబాద్, కుమురం భీమ్, నాగర్ కర్నూల్

(2) కుమురం భీమ్, నాగర్ కర్నూల్, వికారాబాద్, ఆదిలాబాద్

(3) ఆదిలాబాద్, వికారాబాద్, కుమురం భీమ్, నాగర్ కర్నూల్

(4) నాగర్ కర్నూల్, కుమురం భీమ్, వికారాబాద్, ఆదిలాబాద్

**74.** Consider the following statements with reference to the scope of Sri Rama Sagar Project Stage - II :

A. Excavation and Lining of Kakatiya Main Canal from 284 km to 346 km.

B. Formation of Mylaram and Bayyanna Vagu Balancing Reservoirs.

Choose the **correct** answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

శ్రీరామ సాగర్ ప్రాజెక్ట్ - II వ దశ పరిధికి సంబంధించిన క్రింది ప్రకటనలను పరిగణించండి :

A. కాకతీయ ప్రధాన కాలువ తవ్వకం మరియు లైనింగ్, 284 కి.మీ. నుండి 346 కి.మీ. వరకు.

B. మైలారం మరియు బయ్యన్న వాగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లను ఏర్పాటు చేయడం.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**75.** Satmala Range in Telangana traverses through which erstwhile district of Telangana ?

(1) Khammam (2) Karimnagar (3) Adilabad (4) Warangal

తెలంగాణలోని సత్మాలా శ్రేణి తెలంగాణాలోని ఏ పూర్వపు జిల్లా గుండా వెళుతుంది ?

(1) ఖమ్మం (2) కరీంనగర్ (3) ఆదిలాబాద్ (4) వరంగల్

**76.** Consider the following two statements as per the Telangana Socio-Economic Outlook-2023 :

**Assertion A :** The Gross Sown Area (GSA) has been tremendously increased after the formation of Telangana State from 131 lakh acres in 2014-15 to 198 lakh acres in 2021-22.

**Reason R :** This increase in Area is mainly due to the planned investments in new irrigation projects, revitalisation of existing irrigation systems and systematic procurement mechanisms implemented by the Government.

Choose the **correct** answer :

(1) **A** is true but **R** is false.

(2) Both **A** and **R** are true and **R** is the correct explanation of **A**.

(3) **A** is false but **R** is true.

(4) Both **A** and **R** are true but **R** is not the correct explanation of **A**.

తెలంగాణ సామాజిక–ఆర్థిక ఔట్‌లుక్–2023 ప్రకారం కింది ప్రకటనలను పరిగణించండి :

**నిశ్చితము A :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014-15 లో 131 లక్షల ఎకరాలు ఉన్న పంటల స్థూల (విత్తిన) విస్తీర్ణం 2021-22 నాటికి 198 లక్షల ఎకరాలకు భారీగా పెరిగింది.

**కారణం R :** విస్తీర్ణంలో ఈ పెరుగుదల ప్రధానంగా కొత్త నీటి పారుదల ప్రాజెక్టులలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు, ఇప్పటికే ఉన్న నీటి పారుదల వ్యవస్థల పునరుద్ధరణ మరియు ప్రభుత్వం అమలు చేసిన క్రమబద్ధమైన సేకరణ విధానాల కారణంగా జరిగింది.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) **A** నిజం కాని **R** తప్పు.

(2) **A** మరియు **R** రెండూ నిజం మరియు **R** అనేది **A** యొక్క సరియైన వివరణ.

(3) **A** తప్పు కాని **R** నిజం.

(4) **A** మరియు **R** రెండూ నిజం కాని **R** అనేది **A** యొక్క సరియైన వివరణ కాదు.

**77.** Identify the **wrong** pair :

| | Tribe | | Folk Dances |
|---|---|---|---|
| (1) | Bodo | - | Bagurumba |
| (2) | Gond | - | Gaddi Nati |
| (3) | Santhal | - | Budigali |
| (4) | Gujjar-Bakerwals | - | Mangho |

**సరికాని** జతను గుర్తించుము :

| | గిరిజన తెగ | | జానపద నృత్యము |
|---|---|---|---|
| (1) | బోడో | - | బాగురుంబ |
| (2) | గోండు | - | గడ్డి నాటి |
| (3) | సంతాల్ | - | బుడిగలి |
| (4) | గుజ్జర్–బకర్‌వాలులు | - | మాంగో |

**78.** "Ramakrishna and Vivekananda are two aspects of the same life, two forms of one truth. Ramakrishna was the concept and Vivekananda appears as the explanations." Who made this remark ?

(1) Rabindranath Tagore (2) Dr. S. Radhakrishnan
(3) Ramdhari Singh Dinkar (4) R.C. Majumdar

"రామకృష్ణ మరియు వివేకానంద ఒకే జీవితానికి చెందిన రెండు అంశాలు. ఒక నిజానికి రెండు రూపాలు. రామకృష్ణ ఒక భావన. వివేకానందుడు ఒక వివరణలా కనిపిస్తాడు." ఈ వ్యాఖ్యలు చేసిందెవరు ?

(1) రబీంద్రనాథ్ ఠాగోర్ (2) డా॥ S. రాధాకృష్ణన్
(3) రామ్‌ధారీ సింగ్ దినకర్ (4) R.C. మజుమ్‌దార్

**79.** Match the following :

| | | | |
|---|---|---|---|
| A. | Ananda Mohan Bose | I. | East India Association |
| B. | Viraraghavachari | II. | Indian Association |
| C. | K.T. Telang | III. | Madras Mahajana Sabha |
| D. | Dadabhai Naoroji | IV. | Bombay Presidency Association |

Choose the **correct** answer :

(1) A-I, B-II, C-III, D-IV (2) A-II, B-IV, C-I, D-III
(3) A-II, B-III, C-IV, D-I (4) A-I, B-III, C-II, D-IV

ఈ క్రింది వానిని జతపరుచుము.

| | | | |
|---|---|---|---|
| A. | ఆనంద మోహన్ బోస్ | I. | ఈస్ట్ ఇండియా అసోసియేషన్ |
| B. | వీరరాఘవచారి | II. | ఇండియన్ అసోసియేషన్ |
| C. | కె.టి. తెలాంగ్ | III. | మద్రాసు మహాజన సభ |
| D. | దాదాభాయి నౌరోజి | IV. | బాంబే ప్రెసిడెన్సీ అసోసియేషన్ |

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A-I, B-II, C-III, D-IV (2) A-II, B-IV, C-I, D-III
(3) A-II, B-III, C-IV, D-I (4) A-I, B-III, C-II, D-IV

80. Consider the following statements :

A. The Ahmedabad session of Indian National Congress (1921) withdrew its stand on Non-Cooperation Movement.

B. Gandhiji wanted to start civil disobedience movement in Bardoli.

C. Gandhiji wrote to the Viceroy to release the political prisoners.

D. The Ahmedabad session of Indian National Congress (1921) authorised Motilal Nehru to take appropriate decision on civil disobedience movement.

Choose the **correct** statements :

(1) A and D only (2) B and C only

(3) A, B and C only (4) B, C and D only

క్రింది ప్రకటనలను పరిగణించండి :

A. భారత జాతీయ కాంగ్రెసు అహ్మదాబాద్ సమావేశం (1921) లో సహాయనిరాకరణోద్యమంపై తన అభిప్రాయాన్ని (stand) ఉపసంహరించుకొన్నది.

B. బార్డోలీలో గాంధీజీ శాసనోల్లంఘనోద్యమం ప్రారంభించాలనుకున్నాడు.

C. రాజకీయ ఖైదీలను విడుదల చేయమని గాంధీజీ వైస్రాయికి రాశాడు.

D. భారత జాతీయ కాంగ్రెసు అహ్మదాబాద్ సమావేశం (1921) లో శాసనోల్లంఘనోద్యమంపై సరైన నిర్ణయం తీసుకొనే అధికారం మోతీలాల్ నెహ్రూకు ఇచ్చింది.

**సరైన** ప్రకటనలను ఎంచుకొనుము :

(1) A మరియు D మాత్రమే (2) B మరియు C మాత్రమే

(3) A, B మరియు C మాత్రమే (4) B, C మరియు D మాత్రమే

81. Consider the following statements :

A. Chandrashekar Azad died on 25th February 1932 in an encounter with police in a public park at Allahabad.

B. Surya Sen was associated with the revolutionary movement in Punjab.

Choose the **correct** answer :

(1) A only (2) B only

(3) Both A and B (4) Neither A nor B

క్రింది ప్రతిపాదనలను పరిగణించండి :

A. 25 ఫిబ్రవరి, 1932 వ అలహాబాద్‌లోని పబ్లిక్ పార్కులో పోలీసుల ఎదురుకాల్పుల్లో చంద్రశేఖర్ ఆజాద్ చనిపోయాడు.

B. పంజాబ్ విప్లవోద్యమంతో సూర్య సేన్ సంబంధం కలిగి ఉన్నాడు.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

82. When Gandhiji was marching to Dandi during Civil Disobedience Movement who led this march on the Malabar Coast ?

(1) C. Rajagopalachari (2) K. Kelappan

(3) P. Krishna Pillai (4) V. Gopala Krishnayya

శాసనోల్లంఘన ఉద్యమ సమయంలో గాంధీజీ దండి పాదయాత్ర చేసినప్పుడు, మలబార్ తీరంలో ఈ యాత్రకు ఎవరు నాయకత్వం వహించారు ?

(1) C. రాజగోపాలాచారి (2) K. కెలప్పన్

(3) P. కృష్ణ పిళ్ళై (4) V. గోపాల కృష్ణయ్య

**83.** 'The Age of Consent Bill' in 1891 sought to push the age for consummation of marriage for women from :

(1) 10 to 12 (2) 10 to 13 (3) 10 to 14 (4) 10 to 15

'సమ్మతి వయస్సు బిల్లు' (The Age of Consent Bill) 1891 లో స్త్రీల వివాహ పరిపూర్ణత వయస్సును ఎంత వయస్సు నుండి ఎంత వయస్సుకు పెంచాలని కోరింది ?

(1) 10 నుండి 12 (2) 10 నుండి 13 (3) 10 నుండి 14 (4) 10 నుండి 15

**84.** Arrange the following events concerning Indian National Movement in chronological order.

A. Khilafat Movement
B. Resolution to fight for Purna Swaraj
C. Lucknow Pact between Indian National Congress (INC) and the Muslim League
D. The Communal Award

Choose the **correct** answer :

(1) A, B, C, D (2) B, A, D, C (3) C, A, B, D (4) D, C, B, A

భారత స్వాతంత్రోద్యమానికి సంబంధించి క్రింది సంఘటనలను వరుసక్రమంలో అమర్చుము.

A. ఖిలాఫత్ ఉద్యమం
B. పూర్ణ స్వరాజ్యం కొరకు పోరాడటానికి తీర్మానం
C. భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి) మరియు ముస్లిం లీగ్ మధ్య లక్నో ఒప్పందం
D. కమ్యూనల్ అవార్డ్

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A, B, C, D (2) B, A, D, C (3) C, A, B, D (4) D, C, B, A

**85.** Identify the **wrong** pair :

(1) Sahasralinga - Pillalamarri
(2) Ekamukhalinga - Alampur
(3) Chaturmukhalinga - Kaleshwaram
(4) Panchamukhalinga - Warangal

**సరికాని** జతను గుర్తించండి :

(1) సహస్రలింగం – పిల్లలమర్రి
(2) ఏకముఖలింగం – ఆలంపూర్
(3) చతుర్ముఖలింగం – కాళేశ్వరం
(4) పంచముఖలింగం – వరంగల్

**86.** Consider the following statements with regard to Mecca Masjid in Hyderabad :

A. The construction of mosque commenced in the year 1614 CE.
B. The construction of the mosque was initiated by Sultan Abdullah Qutub Shah.
C. It was completed by Abul Hasan Qutub Shah in the year 1685 CE.

Choose the **correct** answer :

(1) A and B only
(2) B and C only
(3) A only
(4) A and C only

హైదరాబాదులోని మక్కా మసీదుకు సంబంధించి ఈ క్రింది ప్రతిపాదనలను పరిగణించండి.

A. మసీదు నిర్మాణం 1614 CE లో ప్రారంభమయింది.
B. సుల్తాన్ అబ్దుల్లా కుతుబ్ షా మసీదు నిర్మాణం ప్రారంభించెను.
C. అబుల్ హసన్ కుతుబ్ షా దీన్ని 1685 CE లో పూర్తి చేసెను.

**సరైన** సమాధానాన్ని కనుగొనుము :

(1) A మరియు B మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A మాత్రమే
(4) A మరియు C మాత్రమే

**87.** Arrange the following in a chronological order of their construction :

A. Daru'sh-Shifa  B. Khudadad Mahal  C. Husain Sagar

Choose the **correct** answer :

(1) A, B, C  (2) A, C, B  (3) C, B, A  (4) C, A, B

క్రింది వాటిని నిర్మించిన కాలక్రమానుసారంలో అమర్చండి.

A. దారుష్-షిఫా  B. ఖుదాదాద్ మహల్  C. హుసేన్ సాగర్

**సరైన** సమాధానమును ఎంపిక చేయుము :

(1) A, B, C  (2) A, C, B  (3) C, B, A  (4) C, A, B

**88.** The earliest rock paintings in Telangana are located at which among the following places ?

(1) Utnur  (2) Padugonigudem  (3) Sanganonipalli  (4) Kotilingala

తెలంగాణలో తొలి రాతి చిత్రలేఖనాలు ఎక్కడ ఉన్నాయి ?

(1) ఉట్నూర్  (2) పడుగోనిగూడెం  (3) సంగనోనిపల్లి  (4) కోటిలింగాల

**89.** Consider the following statements :

A. Kutuhala wrote 'Lilavati' in Sanskrit.

B. It describes the marriage of Hala with Saka princess.

Which of the given statement(s) is/are **correct** ?

(1) A only  (2) B only  (3) Both A and B  (4) Neither A nor B

ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. కుతూహలుడు సంస్కృతములో 'లీలావతి' ని రచించెను.

B. ఈ రచనలో హాలుని యొక్క వివాహము శక రాకుమారితో జరిగినట్లు వివరించబడింది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి **సరైనది(వి)** ?

(1) A మాత్రమే  (2) B మాత్రమే  (3) A మరియు B రెండూ  (4) A మరియు B రెండూ కావు

**90.** Identify the **incorrect** pair :

(1) Balinjasetti - Trading caste

(2) Asamkhyatulu - Saiva Priests

(3) Sani-Munnurvurus - Agricultural labour

(4) Mahajanas - Brahmans living in agraharas

**సరికాని** జతను గుర్తించుము.

(1) బలింజశెట్టి – వ్యాపార కులం

(2) అసంఖ్యాతులు – శైవ పూజారులు

(3) సాని–మున్నూరులు – వ్యవసాయ కూలీలు

(4) మహాజనులు – అగ్రహారములో నివసించే బ్రాహ్మణులు

**91.** Which among the following statements are correct with regard to the Muharram celebrations during the Qutub Shahi period ?

A. Muharram celebrations were intertwined with the grand Langar procession.

B. Langar means a golden chain manufactured equal to the weight of an elephant.

C. Alam is placed in a building of Dabirpura.

D. The golden chain is broken into pieces and distributed among the poor during Muharram.

Choose the **correct** answer :

(1) A and B (2) B and D

(3) A, B and D (4) B, C and D

కుతుబ్ షాహి కాలంనాటి మొహర్రం వేడుకలకు సంబంధించి సరైన ప్రకటనలను పరిగణించుము.

A. మొహర్రం వేడుకలు లంగర్ ఊరేగింపుతో మమేకమయినవి.

B. లంగర్ అనగా ఏనుగు అంత బరువు కలిగిన బంగారపు గొలుసు.

C. ఆలం దబీర్‌పురలోని ఒక భవనములో ఉంచబడింది.

D. మొహర్రం వేడుకల సందర్భంగా ఈ బంగారపు గొలుసును ముక్కలు చేసి పేదలకు పంచేవారు.

**సరైన** జవాబును కనుగొనుము :

(1) A మరియు B (2) B మరియు D

(3) A, B మరియు D (4) B, C మరియు D

**92.** Consider the following statements :

A. A Buddhist stupa found near Pashigoan village was built in Limestone.

B. Kotilingala was an important Saivite centre during the early Satavahana period.

C. In Phanigiri, the Mahastupa was built of bricks.

D. Kondapur was a political centre during the Satavahana period.

Which of the above statements are **correct** ?

(1) A and B only (2) B and D only

(3) A, C and D only (4) B, C and D only

ఈ క్రింది ప్రవచనములను పరిగణించుము.

A. పాశిగాం వద్ద బయల్పడిన బౌద్ధ స్థూపము సున్నపు రాయితో నిర్మించబడింది.

B. తొలి శాతవాహనుల కాలంలో, కోటిలింగాల ముఖ్య శైవ క్షేత్రం.

C. ఫణిగిరిలోని మహాస్థూపము ఇటుకలతో నిర్మించబడింది.

D. కొండాపూర్ శాతవాహనుల కాలంలో గొప్ప రాజకీయ కేంద్రం.

పైన పేర్కొన ప్రవచనములో ఏవి **సరైనవి** ?

(1) A మరియు B మాత్రమే (2) B మరియు D మాత్రమే

(3) A, C మరియు D మాత్రమే (4) B, C మరియు D మాత్రమే

**93.** As per the Telangana Socio-Economic Outlook-2023 of the Government of Telangana, which of the following statements related to Aarogyasri Scheme in Telangana is/are **true** ?

A. The goal of this scheme is to assist the below poverty line (BPL) households in the state.

B. This scheme offers financial assistance upto Rs. 8 lakh per household per year.

Choose the **correct** answer :

(1) B only (2) A only

(3) Neither A nor B (4) Both A and B

తెలంగాణ ప్రభుత్వపు 'తెలంగాణ సామాజిక–ఆర్థిక ముఖచిత్రం – 2023,' ప్రకారం తెలంగాణలోని ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏది/ఏవి **ఒప్పు** ?

A. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన (BPL) వున్న కుటుంబాలకు సహాయం చేయటం ఈ పథకం యొక్క లక్ష్యం.

B. ఈ పథకం ఒక్కో కుటుంబానికి సంవత్సరానికి రూ. 8 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది.

**సరైన** సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మాత్రమే (2) A మాత్రమే

(3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

**94.** Match the following areas with their respective key pillar numbers of the Telangana's Artificial Intelligence Framework, 2020 :

| | **Focus Areas** | | **Key Pillar** |
|---|---|---|---|
| A. | Skilling and education | I. | 03 |
| B. | Governance, ethics and privacy | II. | 01 |
| C. | Research and innovation | III. | 05 |
| D. | Enabling adoption and community collaboration | IV. | 02 |
| | | V. | 04 |

Choose the **correct** answer :

(1) A-II, B-I, C-IV, D-III (2) A-IV, B-I, C-V, D-III

(3) A-I, B-II, C-V, D-IV (4) A-IV, B-V, C-II, D-I

తెలంగాణ కృత్రిమ మేధస్సు ఫ్రేంవర్క్ 2020 లో దృష్టి సారింపబడిన కింది అంశాలను వాటికి సంబంధించిన మూల స్థంభాల సంఖ్యతో జతపరచుము :

| | **దృష్టి సారించిన అంశాలు** | | **మూల స్థంభాలు** |
|---|---|---|---|
| A. | నైపుణ్యత మరియు విద్య | I. | 03 |
| B. | పాలన, నైతికత మరియు గోప్యత | II. | 01 |
| C. | పరిశోధన మరియు ఆవిష్కరణ | III. | 05 |
| D. | దత్తతకు అనుమతి మరియు సమూహ సహకారం | IV. | 02 |
| | | V. | 04 |

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A-II, B-I, C-IV, D-III (2) A-IV, B-I, C-V, D-III

(3) A-I, B-II, C-V, D-IV (4) A-IV, B-V, C-II, D-I

95. The objectives of Telangana Internet of Things (IoT) policy, 2017 are :

A. To attract investments worth Rs. Ten Thousand Crores and generate direct employment to 50,000 people in the next 5 years.

B. Create 4 zones each in Medchal-Malkajgiri, Karimnagar and Mahabubnagar districts for deploying proof of concepts (PoCs) in the IoT Space.

Choose the **correct** answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

తెలంగాణ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT) విధానం 2017 లక్ష్యాలు :

A. రాబోవు ఐదు సంవత్సరాలలో పది వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడం, మరియు 50,000 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించడం.

B. భావనల నిరూపణ కేంద్రాల (PoCs) విస్తరణాభివృద్ధికి మేడ్చల్–మల్కాజ్‌గిరి, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో, ఒక్కొక్క దానిలో నాలుగు మండలాలను (zones) ఏర్పరచడం.

**సరైన** సమాధానం ఎంచుకోండి :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

96. 'Mahalakshmi' scheme of Telangana government is a women empowerment scheme. The eligible women are provided :

A. Financial assistance of ₹ 2,500 per month.

B. Free education to girl students securing admissions in higher professional educational institutions of India.

C. Gas cylinders at ₹ 500

D. Free Telangana Road Transport Corporation (TGRTC) bus travel across the state in express and palle velugu buses.

Choose the **correct** answer :

(1) B, C and D only (2) A, B, C and D
(3) A and B only (4) A, C and D only

తెలంగాణ ప్రభుత్వపు 'మహాలక్ష్మి' పథకం అనేది మహిళా సాధికారత పథకం. అర్హులైన మహిళలకు దీని ద్వారా ఏమి సమకూరుతాయి ?

A. నెలకు రూ. 2,500/- ఆర్థిక సహాయం.

B. భారత ఉన్నత వృత్తి విద్యా సంస్థలలో ప్రవేశం పొందిన బాలికలకు ఉచిత విద్యా సౌకర్యం.

C. రూ. 500/- లకే గ్యాస్ సిలిండర్ లభ్యత.

D. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (TGRTC) నడుపుతున్న ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సులలో రాష్ట్ర మంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం.

**సరైన** సమాధానం ఎంచుకోండి :

(1) B, C మరియు D మాత్రమే (2) A, B, C మరియు D
(3) A మరియు B మాత్రమే (4) A, C మరియు D మాత్రమే

97. As per 2011 census, the percentage of Scheduled Tribes in India is :

(1) below 5 (2) between 8 to 9
(3) between 10 to 11 (4) between 12 to 13

2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో షెడ్యూల్డ్ తెగల శాతం ఎంత ?

(1) 5 లోపు (2) 8 నుండి 9 మధ్య
(3) 10 నుండి 11 మధ్య (4) 12 నుండి 13 మధ్య

**98.** As per time use survey (January - December, 2019) conducted by the Ministry of Statistics and Programme Implementation, the percentage of females involved (in both rural and urban India) in unpaid domestic services by devoting about 5 hours per day was :

(1) 70% (2) 80% (3) 60% (4) 75%

గణాంక మరియు పథకాల అమలు మంత్రిత్వశాఖ నిర్వహించిన కాల ఉపయోగిత సర్వే (జనవరి – డిసెంబర్ 2019) ప్రకారం, చెల్లింపులేని గృహ సేవల కొరకు రోజుకు 5 గంటల వరకు సమయం కేటాయించే మహిళల శాతం (భారతదేశంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో) ఎంత ఉంది ?

(1) 70% (2) 80% (3) 60% (4) 75%

**99.** Under which of the following Article/s of the Constitution of India the government is empowered to make special provision for women and children ?

A. Article 15 B. Article 65

Choose the **correct** answer :

(1) A only (2) B only (3) Both A and B (4) Neither A nor B

భారత రాజ్యాంగంలోని క్రింది ఏ అధికరణం/అధికరణాల కింద ప్రభుత్వం మహిళలు మరియు పిల్లల కోసం ప్రత్యేక నిబంధనలను రూపొందించడానికి అధికారం కలిగి వుంది ?

A. అధికరణం 15 B. అధికరణం 65

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మాత్రమే (2) B మాత్రమే (3) A మరియు B రెండూ (4) A మరియు B రెండూ కావు

**100.** Which of the following statements related to MGNREGA are **true** ?

A. It aims to enhance livelihood security in rural areas by providing at least 100 days of guaranteed wage employment in a financial year.

B. It aims to create personal, durable assets such as pucca homes for individual beneficiaries, roads, canals etc.

C. Under this scheme labour intensive works are preferred.

Choose the **correct** answer :

(1) A and B only (2) B and C only

(3) A and C only (4) A, B and C

MGNREGA కి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి **ఒప్పు** ?

A. ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల ఉపాధి హామీ వేతనాన్ని అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి భద్రతను పెంపొందించడం దీని లక్ష్యం.

B. వ్యక్తిగత లబ్ధిదారుల కోసం పక్కా గృహాలు, రోడ్లు, కాలువలు మొదలైనటువంటి వ్యక్తిగత, మన్నికైన ఆస్తులను సృష్టించడం దీని లక్ష్యం.

C. ఈ పథకం కింద శ్రమ సాంద్రత పనులకు ప్రాధాన్యత ఇస్తారు.

**సరైన** జవాబును ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే (2) B మరియు C మాత్రమే

(3) A మరియు C మాత్రమే (4) A, B మరియు C

**101.** In June 2024 which installment under PM-Kisan Samman Nidhi was released ?

(1) 14th installment (2) 15th installment (3) 16th installment (4) 17th installment

జూన్ 2024 లో PM-కిసాన్ సమ్మాన్ నిధి కింది ఎన్నో విడత విడుదల చేయబడింది ?

(1) 14 వ విడత (2) 15 వ విడత (3) 16 వ విడత (4) 17 వ విడత

**102.** Match the following schemes with aims/objectives of these schemes in Telangana :

| | **Name of scheme** | | **Aim/Objective** |
|---|---|---|---|
| A. | Haritha Haram | I. | Financial assistance Rs. 2500 for women |
| B. | Kalyana Lakshmi | II. | Nutritious meal for lactating and pregnant women, and childrens below 6 years |
| C. | Arogya Lakshmi | III. | Financial Assistance for bride's marriage |
| D. | Mahalakshmi | IV. | Increase Tree Cover to 33% of total Geographical area of the state |

Choose the **correct** answer :

(1) A-II, B-III, C-IV, D-I   (2) A-IV, B-II, C-I, D-III

(3) A-IV, B-III, C-II, D-I   (4) A-III, B-II, C-IV, D-I

తెలంగాణాలో క్రింది పథకాలను ఆ పథకాల లక్ష్యం/ఉద్దేశంతో జతపరచుము :

| | **పథకం పేరు** | | **లక్ష్యం/ఉద్దేశం** |
|---|---|---|---|
| A. | హరిత హారం | I. | మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం |
| B. | కళ్యాణ లక్ష్మి | II. | పాలిచ్చే తల్లులు మరియు గర్భిణీ స్త్రీలు, మరియు 6 సంవత్సరాలకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పోషకాహారాన్ని అందించటం |
| C. | ఆరోగ్య లక్ష్మి | III. | వధువు వివాహానికి ఆర్థిక సహాయం అందించటం |
| D. | మహాలక్ష్మి | IV. | రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ విస్తీర్ణాన్ని 33% నికి పెంచటం |

**సరియైన** సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-II, B-III, C-IV, D-I   (2) A-IV, B-II, C-I, D-III

(3) A-IV, B-III, C-II, D-I   (4) A-III, B-II, C-IV, D-I

**103.** A statement followed by two assumptions are given below. Decide which assumptions follow from the statement.

**Statement :** To make a trip to Ooty on 9th May, John decides to book railway tickets well in advance in the month of March itself.

**Assumptions :** I. Railway reservations can be made two months in advance to avoid last minute rush.

II. John can book a ticket of any desired class, as there will be more vacancies.

(1) Both I and II are implicit   (2) None of I and II implicit

(3) Only I is implicit   (4) Only II is implicit

క్రింద ఒక ప్రవచనం పై రెండు ఊహాలు ఇవ్వబడ్డాయి. వాటిలో ఏవి ప్రవచనం నుండి లభిస్తాయో నిర్ణయించాలి.

**ప్రవచనం :** జాన్ అనే వ్యక్తి మే నెల 9న వెళ్ళాలనుకుంటున్న ఊటీ ట్రిప్‌కు చాలా ముందుగానే మార్చి నెలలోనే రైల్వే టికెట్ బుక్ చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

**ఊహాలు :** I. చివరి నిమిషం రద్దీని తప్పించుకోవడానికి రెండు నెలల ముందుగానే రైలు టికెట్లు బుక్ చేసూకోవచ్చు.

II. చాలా ఖాళీలుండటం మూలంగా జాన్ తను కోరుకున్న క్లాసుకు సంబంధించిన టికెట్‌ను బుక్ చేసుకోవచ్చు.

(1) I మరియు II లు రెండూ ఇమిడి ఉన్నాయి   (2) I మరియు II లలో ఏదీ ఇమిడి లేదు

(3) I మాత్రమే ఇమిడి ఉంది   (4) II మాత్రమే ఇమిడి ఉంది

**104.** A statement followed by three conclusions are given below. Decide which of the conclusion(s) follow from the statement.

**Statement :** For the post of president, of a club having 40,000 members, three candidates A, B and C contest elections. In the election all the members took part with no invalid votes. A gets 3,000 votes more than that of B, B gets 1,000 votes less than C and C gets 2,000 less votes than A.

**Conclusions :** I. A won the election.

II. B and C together could get $\frac{5}{8}^{\text{th}}$ of total votes.

III. 15,000 votes went in favour of A.

Which of the following is **true** ?

(1) Only I and II are true

(2) All the three I, II and III are true

(3) None of I, II and III is true

(4) Only III is true

క్రింద ఒక ప్రవచనం వెను వెంబడి మూడు ముగింపులు ఇవ్వబడ్డాయి. ఇచ్చిన ప్రవచనం నుండి ఏ ముగింపులు లభిస్తాయో నిర్ణయించాలి.

**ప్రవచనం :** 40,000 మంది సభ్యులున ఒక క్లబ్‌కు అధ్యక్ష పదవికి జరుగుతున్న ఎన్నికలో ముగ్గురు అభ్యర్థులు A, B మరియు C లు పోటి పెడుతున్నారు. ఈ ఎన్నికలో సభ్యులందరూ పాల్గొనడమేకాక ఏ ఓటు నిరర్థకం కాలేదు. ఇందులో A కు B కన్న 3,000 ఓట్లు ఎక్కువ రాగా, C కన్న B కు 1,000 ఓట్లు తక్కువగా వచ్చాయి. A కన్న C కు 2,000 ఓట్లు తక్కువగా వచ్చాయి.

**ముగింపులు :** I. ఎన్నికలో A గెలిచాడు.

II. B మరియు C లిద్దరూ కలిసి మొత్తం ఓట్లలో $\frac{5}{8}$ వ వంతు ఓట్లు సాధించారు.

III. 15,000 ఓట్లు A కు అనుకూలంగా వెళ్ళాయి.

క్రింది వాటిలో ఏది **నిజం** ?

(1) I మరియు II మాత్రమే నిజం

(2) I, II మరియు III లు మూడూ నిజం

(3) I, II మరియు III లలో ఏదీ నిజం కావు

(4) III మాత్రమే నిజం

**105.** A statement followed by two courses of action are given below. Identify which of the courses of action to follow to address the problem in the statement.

**Statement :** Recent reports show that eating hot food in plastic plates is causing stomach related diseases and leading to cancer in many cases.

**Course of action :** I. The Government should ban the industries manufacturing these kind of plates immediately.

II. We have to bring awareness among the people about the consequences of the irrational usage of plastic in the daily life.

Which course of action follow for the problem stated above ?

(1) Only I follows (2) Only II follows

(3) Both I and II follows (4) None of I, II follow

క్రింద ఒక ప్రవచనం వెన్వెంటనే రెండు తీసుకోవాల్సిన చర్యలు ఇవ్వబడ్డాయి. ప్రవచనంలోని సమస్య పరిష్కారానికై ఏ చర్యలు అనుసరించాలో గుర్తించాలి.

**ప్రవచనం :** ఈ మధ్య వచ్చిన నివేదికలు ప్లాస్టిక్ పళ్ళెలలో వేడి ఆహారం తినటం వల్ల ఉదర సంబంధిత వ్యాధులకు కారణమోతుందనీ, చాలా సందర్భాలలో కాన్సర్‌కు కారణభూతమౌతున్నాయని చెబుతున్నాయి.

**చర్యలు :** I. ఈ రకమైన పళ్ళేలను తయారు చేసే పరిశ్రమలపై ప్రభుత్వం నిషేధం విధించాలి.

II. నిత్యజీవితంలో విచక్షణారహితంగా ఈ ప్లాస్టిక్ వినియోగించటం మూలాన సంభవించే పరిణామాలకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించాలి.

పై సమస్య పరిష్కారానికై ఏ చర్యలు అనుసరించాలి ?

(1) I మాత్రమే అనుసరించాలి (2) II మాత్రమే అనుసరించాలి

(3) I మరియు II లు రెంటినీ అనుసరించాలి (4) I మరియు II లలో దేనినీ అనుసరించవు

**106.** A statement followed by two arguments are given below. Identify which of the arguments is/are strong to support the statement.

**Statement :** In the present day scenario it is necessary for a teacher, to excel in his profession, to embed technology in classroom teaching to enliven the classroom activity.

**Arguments :** I. Yes. Using technology in the classroom teaching not only enthuses students but also one can make some difficult abstract concepts visual so that the students can better understand concepts.

